

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,16 అక్టోబర్ 2025

8 పేజీలు



## ఆర్ఎంసి కమీషనర్‌గా రాహుల్ మీనా

- వివిధ విభాగాల అధికారులు అభినందనలు

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :**

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసి) కమిషనర్‌గా రాహుల్ మీనా బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న రాహుల్ మీనాను రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్‌కు కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈమేరకు ఆర్ఎంసి కార్యాలయంలో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ అభయకనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. పురవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యలుంటే తనను సంప్రదించాలని కోరారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సాంకేతికత సాయంతో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. అలాగే మునిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకుఅధికారులు, సిబ్బంది సహకరిం చాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు





కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలియ చేసిన వారిలో అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా,ఎంహెచ్ఓ వి.వినూత్న,డిప్యూటీ సిటీప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్,ఈఈ మదర్షా అలీ,సీఓసీ ఇంఛార్జి రవితేజ,అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి,ఇతర ఆర్ఎమ్‌సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

-కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతు నీరుకొండ సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్‌లుగా తిరుపతి, విశాఖల అభివృద్ధితో పాటుత్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక

- తరువాయి 2లో..

## రమణీయం... బ్రహ్మోత్సవం

- సూర్య, చంద్ర ప్రభ వాహనాలపై కొలువుదీరిన స్వామివారు
- అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు- భక్తజన సందోహం









**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఆరవ రోజు సూర్యప్రభ చంద్రప్రభ వాహనాలలో కొలువుదీరి శ్రీవారు భక్తులకు అభయ ప్రదానం చేశారు.పండితులు ఖండవల్లి రాజేశ్వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, నవనీత హారతి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పారమాత్మిక ఉపనిషత్ పూర్వకఅష్టోత్తర శతకళశాభిషేకం, ప్రధాన హోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, శ్రీ కృష్ణఅలంకరణలో సూర్యప్రభవాహనసేవ, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధానహోమములు, నవగ్రహ హోమములు, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర మూల మంత్ర పూర్వక శ్రీవేంకటేశ్వర హోమము, దిగ్దేవతా బలిహరణ, నీరాజన

- తరువాయి 2లో..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అమలాపురం తహసీల్దార్

- రూ.50 వేలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ వైనం
- ఎటువంటి లెక్కలు లేని రూ.5 లక్షల 88 వేల 500 స్వాధీనం





**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఏసీబీ అధికారుల వలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తహసీల్దార్ పి.అశోక్ ప్రసాద్ చిక్కాడు..రూ.50 వేలు లంచం సొమ్ము తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యాడు.. ఏసీబీ అదికారుల దాడుల్లో తహసీల్దార్‌తోపాటు తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వీఆర్ ఏ.రామును కూడా అదుపులోకి తీసుకున్నారు ఏసీబీ అధికారులు. ఈదాడులకు సంబందించి ఏసీబీ రాజమండ్రి డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. రాజమండ్రి సమీపంలోని రాజవోలుకు చెందిన గంథం దుర్గా కొండలరావు అమలాపురం సమీపంలోని జనుపల్లిలో 15 సెంట్లు భూమి గతంలో కొనుగోలు చేశారు. ఈ భూమిని విక్రయించేందుకు కొలతలు అవసరం కాగా దీని నిమిత్తం దుర్గాకొండలరావు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే కొలతలు నిర్వహించాలంటే రూ.లక్ష ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో చివరకు రూ.50 వేలు ముందస్తుగా ఇవ్వాలని, కొలతలు పూర్తయ్యాక మిగిలినరూ.50వేలు ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో లంచం

- తరువాయి 2లో..

# రహదారిపై అడ్డంగా మట్టి కుప్ప వేసితిరి - చదును చేయడం మరిచితిరి

**– ఇసుక రవాణా చేస్తున్న లారీలతో**
**అనునిత్యం స్తంభిస్తున్న ప్రజా రవాణా వ్యవస్థ**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలో మండల కేంద్రమైన రాజుపేట నుంచి కన్నాయిగూడెం వరకు ఉన్న జాతీయ రహదారి గత 2022 గోదావరి వరదల బీభత్సానికి దెబ్బ తిన్నది,తదుపరి తెలంగాణ ప్రాంతం నుంచిఎడతెరిపి లేకుండా ఇసుక లారీలు నిత్యం ఈ మార్గంలో ప్రయాణం చేయడం వలన రోడ్డు పూర్తిగా కృంగిపోయి అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినవి గతంలో ఈ రోడ్డు నిర్మాణ విషయమై ఐటీడీఏ పీవో చింతూరు దృష్టికి వైకాపా పార్టీ తరుపున శివబాబు వినతి పత్రం సమర్పించినప్పటికీ ఆంధ్ర ఆర్ అండ్ బి అధికారులు కానీ ఉన్నత అధికారులు కానీ పట్టించుకున్న పాపాన లేదు. ఈ మార్గంలో అల్లూరి జిల్లా సరిహద్దు గ్రామ ప్రజలు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజుల క్రితం సరిహద్దు గ్రామ ప్రజలు ఇసుక లారీలను అడ్డుకొని రోడ్డుపై బైటాయించి,తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో కొంతమంది అధికారులు ఈ గుంతలను పుడ్చే క్రమంలో అడ్డంగా చెన్నంపేట గ్రామంలో మట్టి కుప్ప వేశారు.కాని చదును చేయడం మరిచారు. ఈ విధంగా రహదారి మరమ్మత్తుల అరకొరా లారీలు దిగబడినపుడు రోడ్లన్నీ జెసిబిలతో ధ్వంసం చేస్తూ ఉన్నారు. ఇక ఎవరైనా అత్యవసర వైద్యసేవ సహాయ నిమిత్తం అంబులెన్స్‌లో ఈ మార్గం గుండా ప్రయాణించి ఆసుపత్రి చేరుకోవాలంటే ఆసుపత్రి కన్నా ముందు యమపురికి చేరుకోవాల్సిందే ఇప్పటికె వాహన దారులు పలుమార్లు ప్రమాదాలకు గురై క్షతగాత్రులు అయినారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర విడి దెబ్బతిన్న ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించకుండా చూడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివబాబు, స్థానిక గ్రామాల ప్రజలు వాహనదారులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టబడ్డ అమలాపురం తహసీల్దార్

మొదటిపేజి తరువాయి

ఇవ్వడం ఇష్టంలేని ఫిర్యాదు దారుడు దుర్గా కొండలరావు రాజమండ్రి ఏసీబి అధికారులనుఆశ్రయించాడు.బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో దుర్గా కొండలరావు వద్ద కంప్యూటర్ ఆపరేటర్ రాము రూ.50 వేలు తీసుకుని తహసీల్దార్ అశోక్ ప్రసాద్‌కు ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా ఇద్దరూ దొరికిపోయారు. ఇదిలా ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో ఎటువంటి లెక్కలు లేని రూ.5 లక్షల 88 వేల 500 నోట్ల కట్టలు ఏసీబీ అధికారులకు లభ్యం అయ్యాయి. అయితే దీనిపై ప్రశ్నించిన ఏసీబీ అధికారులకు పొంతన లేని సమాధానం చెప్పడంతో ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు..లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ అశోక్ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ రాములపై కేసునమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు.ఈదాడుల్లో ఏసీబీ సీఐలు ఎన్.వి.భాస్కరరావు, వై.సతీష్ లు పాల్గొన్నారు.

# కానూరు పిహెచ్సి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో



పెరవలి, మేజర్ న్యూస్ : కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అక్టోబర్ 15 వ తేదీ బుధవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. పిసిపియన్డిటి (బేటీ బచావో బేటీ పడావో )అనే కార్యక్రమం సెప్టెంబర్ 12 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గర్భస్థ శిశు నిర్ధారణ నేరం మరియు ఆడపిల్లలను రక్షించండి,చదివించండి,భ్రూణ హత్యలు జరగకుండా ఆపాలి, అన్ని రంగాలలో వారిని అభివృద్ధి చెందాలి, ముఖ్యంగా ఆడవారు మానసికంగా శారీరకంగా బలంగా ఉండాలి,దృఢ సంకల్పం కలిగి ఉండేలా వారిని ప్రోత్సహించి ఆరోగ్యంగా ఉండేలా మరియు బాలికలకు రక్తహీనత వల్ల వచ్చే అనారోగ్యాల గురించి, వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి డాక్టర్ టి. లావణ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కె. జయమణి ఏయన్ ఎంలు, వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

**– ఆదర్శ మూర్తి అబ్దుల్ కలాం**
**– ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అద్దాల**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ పి జెఅబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలిపారు. పరిశోధకులు, ఎందరికో స్ఫూర్తి ప్రదాత, పట్టుదలకు, అకుంఠిత దీక్షకు, క్రమశిక్షణకు, నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా భారతరత్న అబ్దుల్ కలాం చిత్రపటానికి డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు,డాక్టర్ అద్దాల సత్యనారాయణ పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మహాత్ముల జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు. డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అకుంఠిత దీక్షతో చదువుకుని పరిశోధనలో ఖ్యాతి ఘడిస్తూ భారత కీర్తి కిరీటాన్ని దిగంతాలకు వ్యాప్తి గావించిన ఆదర్శ మూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అద్దాల మాట్లాడుతూ? విద్యార్థులను భావి భారత నాయకులుగా చూసిన డాక్టర్ కలాం గారు, వారిలో స్ఫూర్తిని, జ్ఞానాన్ని నింపడానికి జీవితాంతం కృషి చేశారు. ఆయన తుది శ్వాస కూడా విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తుండగానే విడిచారు. విద్య యొక్క ప్రాముఖ్యతను, సమాన అవకాశాల ఆవశ్యకతను నొక్కి చెప్పడానికి ఈ రోజును విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన "విద్యార్థులు మెచ్చిన విశ్వవిజేత డాక్టర్ అబ్దుల్ కలాం" అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ , ఐ డి ఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు మరియు వాలంటీర్లు రాహుల్, నాని పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో 12 ఎకరాల్లో చెరకు, బొప్పాయి, అరటి,పసుపు,కంద, డ్రాగన్ ఫ్రూట్, జామమొక్కలను సాగుచేయడం అభినందనీయమని, పలువురికి ఆదర్శం అని తెలిపారు. జిల్లాలో మొత్తం 43వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, అందులో 2300 మంది రైతులు పూర్తిస్థాయిలో ప్రకృతి పద్ధతులను అనుసరిస్తున్నారని చెప్పారు. అలాగే 18 డ్రోన్ల టెక్నాలజీ ద్వారా 7800 మంది రైతులు 10600 ఎకరాల్లో కషాయాలు వాడుతూ పురుగు మందుల వినియోగాన్ని తగ్గిస్తున్నారనికలెక్టర్ పేర్కొన్నారు.ఆవుపేడ.మూత్రం ద్వారా జీవామృతం తయారీ, ముల్చింగ్,లింగాకర్షణ బుట్టల వాడకం వంటి ప్రకృతి పద్ధతులపై కలెక్టర్ రైతులతో చర్చించారు. ఈ సందర్శనం చాలా సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఏ క్కడైనా సంస్కరణలు తొలి అడుగుతో సాధ్యం అవుతుందని, ఆ దిశలో కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జున రావు, హెచ్.ఓ.డి.సుధీర్ కుమార్ (కొవ్వూరు), ఏపిసిఎన్ఎఫ్ డీపీఎం బి. తాతారావు, అదనపు డీపీఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడి చింతల శ్రీనివాస్, ఏఒ ఎ. గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

మొదటిపేజి తరువాయి

మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల,కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవరోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందులదుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# రమణీయం... బ్రహ్మోత్సవం

మొదటిపేజి తరువాయి

మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి మోహినీ అలంకరణలో చంద్రప్రభ వాహన సేవ మొదలగు కార్యక్రమాలను విద్యుత్ దీపాలంకరణ బ్యాండ్ మేళ తాళాలతో వైభవోపేతంగా నిర్వహించారు. దీంతో పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. నమో వెంకటేశాయ అంటూ భక్తులు వాహనం వెంట సాగారు. కేరళ వాయిద్యం, కథకళి, కోలాటం నృత్యాలు నడుమ వాహన సేవ కనువిందు చేసింది. రాత్రి అమృత కిరణాల మధ్య చంద్రప్రభ వాహనం తేజోవంతంగా ప్రకాశించింది. అర్చకులు స్వామివారిని కీర్తిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమాలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించి పులకించారు. స్వామివారికి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సత్య శ్రావణి; ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, కనకదుర్గాదేవి దంపతులు పట్టు వస్త్రాలు అందించి ఏర్పాట్లకు పర్యవేక్షించారు. నేడు అష్ట కలశారాధన, స్నాపనం, తిరుప్పావడ సేవ, ప్రధాన హోమం, దిగ్దేవతా బలిహరణ, రాత్రి రాజాధిరాజా అలంకరణతో గజవాహన సేవ నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాటు చేసింది.

# నా భర్త హత్య వెనక కుట్ర కోణం వెలికి తీయాలి..

**– పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు..**

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాలలో వ్యాపారం నిర్వహిస్తూ ఏలేశ్వరంలో నివాసం ఉండే బొద్దిరెడ్డి వెంకటేశ్వర్లు ఈనెల మూడో తేదీన నర్సీపట్నం ప్రాంతంలో బూదరాల అనే గ్రామం ఘాటీ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కాగా ఏలేశ్వరానికి చెందిన రాజా రమేష్ అనే వ్యక్తి కోడిపందాలు నెపంతో ఇంటి నుంచి కారులో తీసుకెళ్లినట్లు పోలీస్ దర్యాప్తులో తేలింది. ఇది ఇలా ఉండగా సదరు రాజా రమేష్ అనే వ్యక్తి పురుగులు మందు సేవించి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. దీనిపై పోలీసులు విచారణ చేయగా తానే వెంకటేశ్వర్లుని కూల్ డ్రింకులో మత్తుమందు కలిపి ఉద్దేశపూర్వకంగా హతమార్చినట్లు వాంగ్మూలం ఇచ్చాడు. అతను ఆసుపత్రి నుంచి కోరుకుని డిశ్చార్జ్ కాగా మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు నేతృత్వంలో కేసు నమోదు చేసి ఈనెల 14న రాజా రమేషను కోర్టులో హాజరు పరిచారు. కేవలం డబ్బు కోసమే ఈ పన్నాగం పన్ని హతమార్చి నట్లు పోలీస్ విచారణలో తేలింది. అయితే వెంకటేశ్వర్లు హత్య వెనక బలమైన కుట్ర కోణం దాగుందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హత్యకు పాల్పడిన రాజ రమేష్ అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా తమకు పరిచయం ఉందని రేకు షెడ్లు నిర్మాణం నిమిత్తం పలుమార్లు తమ ఇంటికి వచ్చినట్లు కేవలం



డబ్బు బంగారం కోసం ఇంత కిరాతకానికి పాల్పడే వ్యక్తి కాదని, అలాగే ఒకే ఒక వ్యక్తి తన తండ్రిని కిరాతకంగా చంపి అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని పడేయడం సాధ్యం కాదని, ఈ హత్య వెనక దాగివున్న నిజాన్ని వెలికిదీసి దీని వెనకున్న ప్రతి ఒక్కరిని బయట పెట్టాలని వారు కోరుతున్నారు. అలాగే గిరిజన ప్రాంతంలో వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న వెంకటేశ్వర్లు మృతి చెందడంతో తమ కుటుంబ వీధిని పడిందని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతుడికి కూతురు కొడుకు ఉండగా వారి పిల్లలను చదివించే బాధ్యత వెంకటేశ్వర్లు దేనని ఇప్పుడు వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఏది ఏమైనా వెంకటేశ్వర్లు హత్య వెనక కుట్ర కోణాన్ని బయటపెట్టి తమకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెరవలి పీహెచ్సీ ఆధ్వర్యంలో సేవ్ ద గర్ల్ ర్యాలీ




**పెరవలి, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రాజమండ్రి మరియు కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాలను అనుసరించి అక్టోబర్ 15వ తేదీ బుధవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల 13 ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లలో ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బందితో పిసిపిఎన్డిటి యాక్ట్ మీద "సేవ్ ద గర్ల్ చైల్డ్ అనే నినాదం మరియు "బేటి – బచావో – బేటి – పడావో " అనే స్లోగంతో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమ సదస్సులు , ర్యాలీలు జరపడమైనది.స్కూలులో పిల్లలకు, అంగన్వాడీలో గర్భిణీ స్త్రీలు , బిడ్డ తల్లులకు, కిషోర్ బాలికలకు, డ్వాక్రా గ్రూపుల మహిళలకు అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సూపర్వైజర్లు , ఎమ్మెల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొనడం అయినదని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఐ ఈ సి యాక్టివిటీస్ చేయడం అయినది. సెక్స్ నిర్ధారణ నేరం అని,ఆడబిడ్డ లేదో మగ బిడ్డ అనే తెలుసుకొనటం కోసం ప్రయత్నించటం నేరమని, అటువంటి వారికి కఠిన శిక్షలు కలవని తెలియజేయడమైనది. ఆడపిల్లలను మగపిల్లలను సమానంగా చూడాలని, ఆడపిల్లల్ని రక్షించాలని వారికి జన్మనివ్వాలని లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు జరిపించడం అయినదని గ్రామాల్లో ర్యాలీలు అవగాహన కార్యక్రమం మీటింగు ప్రతిజ్ఞలు కూడా చేయించడమైనదని డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు.

# మండలంలో ఏరులైపారుతున్న సారా అరికట్టాలి

**– మండల పరిషత్ సమావేశంలో సభ్యులు ధ్వజం**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో ఏరులై పారుతున్న సారా అరికట్టాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. బుధవారం ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరి ఈశ్వర రావు ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ హెచ్ సి ఏడాది కాలంలో 20సారా కేసులు నమోదు చేశామని తెలపడంతో సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో సారాబట్టీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయని, అలానే అనాథరైజ్డ్ బెల్టు షాపులు నడుస్తున్నాయని దీనివల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని, యువత చెడిపోతున్నారని ఎంపీపీ వెంకటలక్ష్మి, జడ్పిటిసి జ్యోతి, ఎంపీటీసీ ఆవు గడ్డ నిర్మల కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. శాంతినగర్, నెల్లిమెట్ల, అనంతగిరితదితర కాజు వేలు త్వరితగతిన సెనెక్షన్ చేయించి పూర్తి చేయాలని ఎంపీటీసీ పెద్దిరాజు ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ డి ఈ గౌతమిని కోరారు. వీటితోపాటు ఎర్రంపాడు బ్రిడ్జి కూడా ప్రపోజల్ పెట్టామని డి ఈ గౌతమి తెలిపారు. అలానే 2023లో ప్రపోజల్ పెట్టిన 7సిసి రోడ్ల మంజూరు కాగాప్రస్తుతానికి బురుగుపల్లి సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయని త్వరలో అప్పలరాజుపేట రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. రైన్ సీజన్ అయిన అనంతరం మిగతా రోడ్ పనులు ప్రారంభించడం



జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ నాయక్, ఇరిగేషన్ జేఈ హరి, హౌసింగ్ సిబ్బంది శ్రీను ఆయా శాఖల ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎంపీటీసీ సభ్యులు నల్ల సత్తిబాబు,జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ త్రాగునీటి బోర్లు రిపేర్ చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, వైస్ ఎంపీపీ సత్య చంద్ర రాణి, కనిగిరి గంగాదుర్గ, చుండ్రు లక్ష్మి, కానెం అచ్చియమ్మ,సర్పంచులు సుబ్బలక్ష్మి, గని లక్ష్మి, సత్యవతి, జగన్నాథం, ఎంఈవో సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి, ఎఫ్ ఎస్ ఓ రాము, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు.స్థానిక శివాలయం వీధిలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. పేపర్బాయ్ నుంచి దేశానికి రాష్ట్రపతికి ఎదిగిన ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఆయన జన్మదినాన్ని యుఎన్వో అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన దేశ రక్షణ శాఖకు శాస్త్రవేత్తగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు కే ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ వై విజయలక్ష్మి, కే అనిత, ఆర్ సి హెచ్ వెంకటేశ్వర్లు, కే సతీష్ బాబు, కే ఎస్ హరి గోపాల్, పాల్గొన్నారు.

## బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**– ఎమ్మెల్యే రాజప్ప**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రాజప్ప అన్నారు. బుధవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక ఎం.ఆర్. కాలేజి ఎదురుగా గల బిల్డింగ్ నందు కాలేజి హాస్టల్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ ఒక్క విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నతమైన భవిష్యత్ను తీర్చిదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.శ్రీరమణి, డిబిసిడబ్ల్యూఓ ఎం.లల్లి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, ఎంపిడిఓ కె.వి.సూర్య నారాయణ, పలువురు కూటమి నాయకులు, హెచ్డబ్ల్యూఓ శ్రీవల్లి, సిబ్బంది సతీష్కుమార్,పలువురుఅధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక రామారావుపేటలో ఉన్న శ్రీప్రకా ష్ సినర్జి స్కూల్ నందు బుధ వారం దివంగత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్.ఆర్.సం తానం, అబ్దుల్ కలాం శిలా విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ ఎస్.ఆర్.సంతానం మాట్లా డుతూ మిస్సైల్ మ్యాన్గా పేరొందిన అబ్దుల్ కలాం రామేశ్వరంలోని నిరు పేద కుటుబంలో జన్మించారని, న్యూస్పేపర్లు ఇంటింటికి చేరవేసి, ఎంతో కష్టపడి చదివి తాను అనుకున్నది సాధించారని, ఆయనకు విద్యార్థులు ఎంతో ఇష్టమని, వారితో గడపడానికి సమయం కేటాయించేవారని, వారితో మాట్లాడుతూనే తుదిశ్వాస విడిచారని, అలాంటి వ్యక్తి మనందరికి ఆదర్శమని తెలిపారు. ప్రతీ విద్యార్థి ఆయన సూచించిన మార్గాలను అనుసరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్, కల్చరల్ కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# బాలికలు విద్యార్థి దశ నుండే తమ హక్కులను తెలుసుకోవాలి

**– జిల్లా బాలల విభాగం పరిరక్షణ కౌన్సిలర్ బి.దుర్గారాణి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో... గొల్లప్రోలు గ్రామం జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి మాట్లాడుతూ... అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా "బాలికగా నాతోనే మార్పు – రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. ఈ వేడుకలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరగనున్నాయని ఈ సమావేశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటల పోటీలు కూడా నిర్వహించి వారికి అధికారులచే బహుమతులు అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మానసా దేవి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని , విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాల వైపు మరలకూడదని తెలియజేసారు. బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు, బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవలని చెప్పారు, ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించిన లేదా లైంగిక వేధింపులకు గురిచేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112కి ఫోన్ చేసి సమాచారం అదించాలని అన్నారు. మండలంలో పలు పాఠశాలలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటపాటల పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి. హెచ్. సూర్య ప్రకాష్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశాలు నిర్వహణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుధవారం రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా జడ్జి ఛాంబరులో, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్పర్సన్ గంధం సునీత ఆధ్వర్యంలో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశం మరియు ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అండర్ ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసుల దర్యాప్తు, చార్జీషీట్ల దాఖలు అంశాలపై పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సమీక్షా చర్చలు నిర్వహించారు. ఖైదీలకు బెయిల్, ష్యూరిటీలు సంబంధించి ఎదురవుతున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. సంబంధిత అధికారులకు తగిన సిఫార్సులు చేయడం జరిగింది.

తదుపరి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చేపడుతున్న కార్యక్రమాలు, బాధితుల పరిహార కేసులపై కూడా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కె. జానీ బాషా, ఇన్‌ఛార్జ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. పద్మ, తూర్పు గోదావరి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎం.బి.ఎన్. మురళీ కృష్ణ, కాకినాడ సీఐ ఆర్. రవికుమార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా అదనపు ఎస్పీ ఎ.వి.ఆర్.పీ.బి. ప్రసాద్, గవర్నమెంట్ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, తూర్పు గోదావరి జిల్లా డీఆర్ఓ టి.సీతారామమూర్తి, రాజమహేంద్రవరం సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ ఎస్. రాహుల్, స్పెషల్ మహిళా జైలు అధికారులు, జిల్లా సబ్ జైలు అధికారి, సంయుక్త తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రొమ్ము క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సమాజంలో అనేకమంది మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, మహిళలు క్యాన్సర్ బారిన పడకుండా అవగాహన కలిగి ఉండాలని పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వర రావు అన్నారు. ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసోత్సవంలో బాగంగా బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పియంపి అసోసియేషన్ ) అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాజమండ్రి డెల్టా హాస్పిటల్‌కు చెందిన శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ రిమ్మలపూడి నితిన్,క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ పాల్గొని పీఎంపీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ నితిన్ మాట్లాడుతూ క్యాన్సర్ శస్త్రచికిత్స విధానాలలో అధునాతన చికిత్స అయిన రోబోటిక్ విధానం తో అతి తక్కువ రక్తస్రావంతో,అతి తక్కువ నొప్పితో చికిత్స అందించవచ్చని తెలిపారు,ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోందని క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం చాలా ముఖ్యమని అన్నారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ మాట్లాడుతూ ప్రాణాంతకమైన ఈ క్యాన్సర్ల పై అవగాహన చాలా అవసరమని,క్యాన్సర్‌కు కారణమయ్యే అనేక కారణాలలో పర్యావరణం, జీవనశైలి లో మార్పులు,ప్లాస్టిక్ వినియోగం సంబంధిత కారణాలతోనే 80 నుంచి 90 శాతం ఈ వ్యాధి బారిన పడుతున్నారని, ముున్ముందు ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ కేస్ ఉండే పరిస్థితి రావచ్చని అన్నారు.రొమ్ము క్యాన్సర్ నివారణకు మహిళలు స్వీయ పరీక్ష ద్వారా వ్యాధిని కనుగొనవచ్చని అన్నారు.పల్లెల్లో ప్రథమ చికిత్సలు అందించే పీఎంపీలు క్యాన్సర్ పై ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పి దేవానందం,జిల్లా కోశాధికారి పిచిన్ని,మండల కార్యదర్శి డి సాయిరామారెడ్డి,కోశాధికారి నీలంశెట్టీ శ్రీనివాస్,రాయవరం మండల అధ్యక్షులు ఎన్వీ రమణ , ఆసుపత్రి మేనేజర్ క్రాంతి కుమార్,ఎన్ఎస్ చలం,పీబీ సుబ్రహ్మణ్యం,పీటీఎల్ నారాయణ, కేఎస్ఎన్ మూర్తి,ఎన్ నరేంద్ర రెడ్డి లతో పాటు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

**– ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.ఉమా మహేశ్వరి**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పరిశుభ్రమైన చేతులతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందించుకోవచ్చునని, చేతులు పరిశుభ్రంగా ఉంటే సగం ఆరోగ్యం పదిలంగా ఉన్నట్లేనని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆర్.ఉమ మహేశ్వరి తెలిపారు. బుధవారం అంతర్జాతీయ హ్యాండ్ వాష్‌డే సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం రోజూ తినే ఆహార పదార్ధాల నుంచి, ఇతర కార్యక్రమాల వరకు అన్ని మన చేతులతోనే చేస్తున్నామని, అటువంటప్పుడు చేతులు అపరిశుభ్రంగా ఉంటే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉటుందని, ఆహార పదార్ధాలు తినేముందు చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల అనేక రకాల ఇన్‌ఫెక్షన్‌లు, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉటుందని ఆమె తెలిపారు. అయితే చేతుల శుభ్రతకు ఒక పద్దతి ఉంటుందని ఆమె తెలుపుతూ, చేతులను శుభ్రంగా సబ్బుతో లేదా శానిటైజర్‌తో కడుక్కోవడం ఉత్తమమని, దీనివలన వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునని, సబ్బు / లిక్విడ్‌తో కనీసం 30 నుంచి 60 సెకన్లపాటు కడగాలని, లేదా పరిస్థితిని బట్టి కనీసం 30 సెకన్లు అయినా కడగాలని, చేతుల కడిగేటప్పుడు వేళ్ళ మధ్యలో, గోళ్ళను శుభ్రం చేసుకోవాలని, చేతులను శుభ్రం చేసుకున్న అనంతరం పొడి వస్త్రంతో తుడుచుకోవాలని ఆమె తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ చేతుల శుభ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని ఆమె తెలిపారు.

## జిఎస్‌టి తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి లబ్ది

**– ఎమ్మెల్యే రాజప్ప**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జిఎస్‌టి తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి ప్రయోజనం కలుగుతుందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. బుధవారం స్థానిక ఎం.ఆర్.కాలేజి వద్ద సూపర్ జిఎస్‌టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఆర్డీఓ కె.శ్రీరమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాజప్ప పాల్గొని మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని, దీనిపై ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారులకు ఉందని, ఆయన తెలిపారు. అలాగే ప్రజలు అవగాహన కల్పించుకుని, సూపర్ జిఎస్‌టిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి రేట్లను తగ్గించడం జరిగిందని, వీటిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, కూటమి నాయకులు, సిటిఓ తారక రామారావు, పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, పలువురు కూటమి నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా బుధవారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) డి.నరసింహ కిశోర్‌ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలను ఇబ్బంది పెడుతున్న సబ్ రిజిస్టర్



**రాజానగరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే ప్రధాని శాఖలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. అనునిత్యం ప్రజలు తమ యొక్క స్థిరాస్తులు విషయమై రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి ప్రభుత్వానికి చెల్లించవలసిన స్టాంప్ డ్యూటీ, ఫీజు తదితర ఖర్చులను చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటారు. అయితే కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయాలంటే చేయి తడపందే పని జరగని పరిస్థితి. కొంతమంది సబ్ రిజిస్ట్రర్లు ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో రాజానగరం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఒకటిగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వెలుసుబాటు కల్పించాలని ఉద్దేశంతో ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ప్రవేశపెట్టింది. ఏ సబ్ రిజిస్టర్ పరిధిలో ఉన్న ఆస్తి అయిన ప్రజలకు అందుబాటులో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అందుకు ముందుగా దస్తావేజుకు సంబంధించిన వివరాలను గవర్నమెంట్ వెబ్సైట్లో పిడిఈలో నమోదు చేసి ఆయా సబ్ రిజిస్టర్ వారి కార్యాలయానికి పంపాలి. ఆ సబ్ రిజిస్టర్ పంపించిన దస్తావేజులోని సర్వే నెంబరు, మార్కెట్ వ్యాల్యూ తదితర అంశములను పరిశీలించి సబ్మిట్ చేయాలి. ఆ ఆస్తి ప్రొహిబిహేటెడ్ లిస్టులో ఉంటే రిజెక్ట్ చేయాలి. మార్కెట్ వాల్యూ సరిపకపోతే మార్కెట్ వ్యాల్యూలో సరిపోలేదని తెలపాలి. ఇతర అంశాలలో లోపాలుంటే అనదర్ కామెంట్లో సబ్మిట్ చేయాలి. ఈ గవర్నమెంట్ రూల్స్ కు వ్యతిరేకంగా రాజనగరం సబ్ రిజిస్టారు వ్యవహరించడంపై ప్రజలు తీవ్ర అసహన వ్యక్తం చేస్తున్నారు. రాజనగరం సబ్ డి లోని ఆస్తిని వేరే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ను పెడితే ఆ ఆస్తి ప్రొహిబిహేటెడ్ లిస్టులో లేకపోయిన ప్రొహిబిహేటెడ్ కాలంలో రిజెక్ట్ చేశారు. అలా చేయడంవల్ల వేరే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆయాస్తిని రిజిస్ట్రేషన్ చేయుటకు వెనకడుగు వేస్తారు. ప్రభుత్వ రూల్స్కు వ్యతిరేకంగా సంబంధిత సబ్ రిజిస్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ప్రజల వాపోతున్నారు.

ఇష్టారాజ్యంగా రిజెక్ట్ చేస్తే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఉన్నతాధికారులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా రాజానగరం సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో ఏ పని జరగాలన్న చేయి తడపనిదే పని జరగడంలేదని ప్రజల వాపోతున్నారు. ఇందుపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి ప్రయోజనం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి ప్రయోజనంకలుగుతుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు.సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పేరుతో ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేస్తూ తీసుకున్న నిర్ణయం వలన అన్ని వర్గాల వారికి ప్రయోజనాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్,అడబాల కుమారస్వామి,నిమ్మకాయల కిరణ్, సరోజ వాసు,పిట్టా జానకి రామారావు, విత్తనాల వెంకట రమణ,బలుసు వాసు,వల్లూరి దొరబాబు,తాతపూడి అరుణ్ వంశీ, పైన్నీ శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్, కంచర్ల సుష్మ మోహిని,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ హాస్టళ్లలో సదుపాయాలపై తనిఖీలు

– నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం పట్టణంలోని ఎ ఎంఎస్ బాలుర హాస్టల్–1 మరియు పీఎంఎస్ బాలికల హాస్టల్–1 లను సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో హాస్టళ్లలోని మౌలిక వసతులు, నివాస సదుపాయాలు, డార్మిటరీలు, పరిశుభ్రత పరిస్థితులు, అలాగే విద్యార్థులకు అందజేస్తున్న ఆహారపు మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా కే. భాస్కర్ రెడ్డి పీఎంఎస్ బాలికల హాస్టల్లో వడ్డించిన భోజనం రుచి చూసి, ఆహారం నాణ్యత పట్ల, స్టాక్ నిర్వహణా తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి.శశాంక,అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నం విరమించుకోవాలి

– మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశమని, రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని విరమించుకోవాలని, లేకుంటే ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, ఉన్నత ఆశయానికి గండికొడుతున్న కూటమి సర్కారు వైఖరికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసి వేల కోట్లు రూపాయలు దోచుకోవడానికి చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రయత్నం విరమిచ్చుకుంటే ప్రజా ఉద్యమంతో ప్రభుత్వ మెడలు వంచుతామని, మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో విజయకుమార్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఉన్న అన్ని గ్రామాల అధికారులకు ప్రతీ ల్యాండ్ పార్సిల్ ను ఈ పంట నమోదులోకి తీసుకురావాలని,ఇప్పటి వరకూ ప్రధాన పంటలైన వరి, పామాయిల్ పూర్తి పంట నమోదు అయినప్పటికీ మిగిలిన పంటలను పూర్తిగా పంట నమోదు చెయ్యాలని సూచించారు ఇప్పటి వరకు 80 శాతంలో ఉన్న మండలం 100 శాతంగా గ్రామ కంఠం, వ్యవసాయేతర భూములు కూడా ఈ పంట లోకి తీసుకురావాలని దానికి ఈ నెల 25 తారీకు చివరి తేదీ కావున అంతకు ముందునే పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాస్, ఎం ఏఓ జే. లక్ష్మీ, ఏఈఓ పి. చంద్ర మౌళి గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ శివకుమార్





రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థులకుసైబర్ నేరాలపై స్థానిక ఎస్సై శివకుమార్ బుధవారం అవగాహన కల్పించారు. అలానే మహిళ భద్రత, మహిళలకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, ఇంటి చుట్టుపక్కల వాళ్లకు సైబర్ నేరాలు, మహిళలు భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్సై తెలిపారు. అలానే గంజాయి తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు అనర్ధాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ మేరకు చట్టాలపై అవగాహన కల్పించారు.

# భారతదేశపు ఆణిముత్యం అబ్దుల్ కలాం

– ఏ టు జెడ్ వాలంటీర్ సారా శేఖర్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మిస్సైల్ మేన్, భారతదేశపు ఆణిముత్యం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని ఏ టు జెడ్ వాలంటీర్ సారా శేఖర్ అన్నారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా... దంగేటి శ్రీరామచంద్రమూర్తి పెట్రోల్ బంక్ ఆవరణలో గల అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ... మిస్సైల్ మాన్, మహనీయులు అబ్దుల్ కలాంను నేటి విద్యార్థులు యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సారా శేఖర్ మాట్లాడుతూ... డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి ఆణిముత్యమని, భారత రాష్ట్రపతిగా, విద్యావేత్తగా, శాస్త్రవేత్తగా, రచయితగా, మానవతావాదిగా, మిస్సైల్ మెన్గా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహనీయులు సుభాష్ చంద్రబోస్, మదర్ థెరీసా, అబ్దుల్ కలాం విగ్రహాలను నెలకొల్పి జయంతి వర్ధంతుల కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ దేశం పట్ల అంకితభావంతో ఉండాలని తెలిపారు. భారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామర్లకోట రైల్వే ఇంజనీర్ బదిలీ



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్గా పని చేస్తున్న శివ ప్రసాద్ బదిలీ పై భీమవరం వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన రైల్వే అధికారులు మరియు సిబ్బంది మరియు ఆయన స్థానంలో కొత్తగా వచ్చిన టి.ప్రభాకర రావు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గారికి స్వాగతం పలికిన రైల్వే అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 17న 'నయన' డా. శ్రీరామ్‌కి రోటరీ గోల్డ్ పురస్కారం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు,నయన కంటి హాస్పిటల్ అధినేత డాక్టర్ రావుల శ్రీరాములు ఈనెల 17వ తేదీన సత్కరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆప్తమాలజీ సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ శ్రీరామ్ కంటి వైద్య చికిత్స విషయంలో తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక గుర్తింపు పొందారు. డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో కంటి శుక్ల, కార్నియా గ్లాకోమా ,పీడియాట్రిక్ ఆప్తమాలజీతో వివిధ రకాల కంటి సంరక్షణ సేవలను అందిస్తున్నారు. అత్యాధునిక పరికరాలతో పాటు లేజర్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు అయినప్పటికీ సౌమ్యంగా అందరి తో కలసి మెలసి ఉండే వ్యక్తిగా కీర్తించబడుతున్నారు. ఇటీవల పలు సంఘాల సభ్యుల తొపాటు పాత్రికేయ సంఘాల కు కూడా తమ సేవలను డాక్టర్ శ్రీరామ్ అందించి ప్రశంసలు పొందారు. సామాజిక సేవా కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాక ప్రత్యేక ట్రస్ట్ ను ఏర్పాటు చేసి కంటి వైద్య చికిత్సను ఉచితంగా అందిస్తూ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారు. కాకినాడలో 28 సంవత్సరాల క్రితం నయన కంటి ఆసుపత్రి ఏర్పాటు చేశారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ తో పాటు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలతో పాటు స్లమ్స్‌లో కూడా ఐ క్యాంపులు నిర్వహిస్తూ ఉన్నారు. వేలాది కాటరాక్ట్ ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించడమే కాక రాష్ట్రంలోనే తొలిసారిగా అత్యాధునిక వైద్య పరికరాలను అందు బాటులోకి తీసుకురావడమే కాక నయన ఆసుపత్రిలో ఏర్పాటు చేసి ప్రజలకు ఉత్తమ కంటి వైద్య సేవలను అందిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు పేరొందిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ నందుతొలుత కంటివైద్యులుగా సేవలందిం చారు. అంకితభావంతో వైద్య వృత్తిని చేపట్టి ప్రజలలో మంచి గుర్తింపు మరియు ఆప్తమాలజీ రంగంలో చేసిన సేవలకుగాను ప్రభుత్వము నుండి డాక్టర్ శ్రీరామ్ అనేక అనేక అవార్డులను స్వీకరించారు. డాక్టర్ శ్రీరామ్ తనయుడు డాక్టర్ మెహర్‌రావు ల కుమార్తె మరియు డాక్టర్ హారిక రావుల కంటి వైద్య రంగంలో గత దశాబ్ద కాలంగా విశేష సేవ అందిస్తూ తండ్రికి తగ్గ వారసులమని కంటి వైద్య రంగచరిత్రలో నిరూపించుకున్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఐ బ్యాంకులోను కీలక బాధ్యతలను నిర్వహిస్తూ అందరి ప్రశంసలు డాక్టర్ శ్రీరామ్ పొందారు. 17వ తారీకు సాయంత్రం ఏడు గంటలకు కాకినాడ రోటరీ క్లబ్‌లో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన సత్కార కార్యక్రమం జరుగుతుంది.

# సంవిధ్- 2కె25 సత్తా చాటిన 'ఆదిత్య' విద్యార్థులు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తమ కళాశాలకు చెందిన విద్యార్థినిలు సంజీవ్ డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన టెక్నికల్ ఫెస్ట్ సంవిధ్-2కె25 లో విజేతలుగా నిలిచారని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ నేటి కాలంలో రోజు రోజుకు సాంకేతికత చాలా అభివృద్ధి చెందుతున్న తరుణంలో సాంకేతికతను అవగాహన చేసుకుని దానికి తగ్గట్టుగా తయారుకావడమే కాకుండా ఇలాంటి పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకున్న తమ విద్యార్థినిలను అభినందించారు. ఆదిత్య మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఇలాంటి పోటీలవల్ల విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెరిగి వారు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థినులు యాడ్ లాబ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలుగా ఐశ్వర్య, దివ్య, సుప్రియ,ద్వితీయ బహుమతి సాధించిన విజేతలుగా రమ్య, కళ్యాణి, మేఘన అలాగే క్వెస్ట్ ఫెస్ట్‌లో ద్వితీయ బహుమతి సాధించిన విజేతలుగా సంతోషి, ఉమ, సంధ్య గెలుపొందారని ఆమె తెలిపారు. అలాగే బగ్ స్మాషర్ రౌండులో టెక్ టాక్టిక్స్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన ఎమ్. శశిప్రియ, కె.బిందు సూర్య సాయి జ్యోతి విజేతలుగా గెలుపొందారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థినిలు విజేతలుగా గెలుపొందడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. విజేతలను అభినందించారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి





**- మండల సమావేశంలో ఎంపీపీ బంధం శ్రీదేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలంలో మారుమూల గ్రామాల అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి కోరారు. రంపచోడవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పీటీసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. డివిజన్ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని,అదేవిధంగా అంబులెన్సులు అందుబాటులో ఉంచాలన్నారు. ఏరియా ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అరకు పార్లమెంట్ సభ్యులకు లెటర్ పెట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా నిర్వహించాలని ఆమె అన్నారు. ఆది కర్మయోగి సర్వే మారుమూల గ్రామాల్లో నిర్వహించడం వలన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రంపచోడవరం మండలంలో అన్ని గ్రామ సచివాలయాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జడ్పీటీసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలు పేదవారికి అందే విధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద గిరిజనులకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు కె.బాలకృష్ణ, పండా కుమారి, ఎంపీడీవో వై. రాజబాబు. ఏవో పి.జయంతి, డాక్టర్ రాహుల్, ఎంపీటీసీ కుంజం వంశీ, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా వల్లి, సర్పంచులు, ఏఈ శ్రీనివాసరావు, ఏపిఎం జి.కిషోర్, వైద్యాధికారిణి బి.అన్నపూర్ణ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డి.ఎస్.పి సాయి ప్రశాంత్**






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ముఖ్యంగా యువతీ యువకులు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం డిఎస్‌పి జి.సాయి ప్రశాంత్ సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం డి.ఎస్.పి జి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డిగ్రీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఉమెన్ సేఫ్టీ గురించి కొన్ని విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సైబర్ నేరాలకు చిక్కకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా సైబర్ సైబర్ నేరగాళ్లు వేసే ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే నకిలీ లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఆన్లైన్ ట్రేడింగ్, ఓటిపి వల, మోసపూరితమైన లింకులు, ఏఐ ఆధారిత సైబర్ మోసాలు గురించి డిఎస్పీ వివరించారు. కాగా మహిళలు అపరిచిత వ్యక్తులతో ఆన్లైన్ చాటింగ్, వీడియో కాల్స్ మాట్లాడి రిస్కులు కొని తెచ్చుకోవద్దని డిఎస్పీ సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి ఎటువంటి అనుమానాస్పదమైన కాల్స్ వచ్చినా, వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సీ.ఐ ఎన్.సన్యాసి నాయుడు, రంపచోడవరం ఎస్ఐ వి.వెంకటరావు, పిఎస్ఐ రాజ్ కోటి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అవంతి నగర్‌లో పందుల బెడద





**- ఎటు చూసినా పందుల స్వైర విహారం**

**- పట్టించుకోని తిమ్మాపురం పంచాయతీ అధికారులు**

**- జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌కి ఫిర్యాదు చేయనున్న కాలనీవాసులు..**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ స్మార్ట్ సిటీకి అతి చేరువుగా ఉన్న తిమ్మాపురం గ్రామపంచాయతీకి ఒక చరిత్ర ఉంది. ఈ గ్రామంలో మౌలిక వసతులు కల్పనలో పరిపాలన దక్షతలో ఇప్పటివరకు పాలించిన పంచాయతీ పాలకవర్గానికి మంచి పేరు ఉందనే చెప్పవచ్చు. గత మూడు పర్యాయాలు రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న ఘనత ఉంది. అయితే ఈ పంచాయతీకి శివారుగా కాకినాడ స్మార్ట్ సిటీ దగ్గరగా ఏపీఎస్పీ ఎదురుగా ఉన్న అవంతి నగర్ రోజురోజుకి ఒక స్మార్ట్ విలేజ్ గా అభివృద్ధి చెందుతుంది. ఈ కాలనీలో ఎంతోమంది పెన్షనర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ అధికారులు, ఉన్నతమైన వ్యాపారస్తులు, సొంత నివాసాలు ఏర్పరచుకున్నారు. కానీ ఇటీవల కాలంలో ఈ కాలనీలో పందులు బెడద చాలా ఎక్కువగా ఉంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి పేరు ఉన్న గ్రామపంచాయతీగా అభివృద్ధి చెందుతుంటే ఒక ప్రక్క తరచూ పందులు స్వైర విహారం చేస్తూ అడ్డుగా ఉంటే బెదిరిస్తున్న కాలనీవాసులను అవి కరవబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందులు ఒకదానికి ఒకటి పిల్లలు పెట్టి కాలనీనంతా చిందరవంతర చేస్తూ దుర్గంధం వెలజలుతున్నాయని దోమలు,ఈగలతో విష జ్వరాలు కలరా టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే తక్షణమే పంచాయతీ అధికారులు దీనిపై వెంటనే స్పందించాలని, ప్రజా ఆరోగ్యాలు కాపాడాలని లేకుంటే త్వరలో జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌కి ఫిర్యాదు చేయాలనుకుంటున్నట్లు కాలనీవాసులు వేడుకుంటున్నారు.

# ఆదిత్య పి.జి క్యాంపస్‌లో ఘనంగా డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆదిత్య డిగ్రీ కళాశాల అనుబంధ సంస్థ ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. బ్యూలా తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఆదిత్య డిగ్రీ&పీజీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు, ప్రిన్సిపాల్ డి. బ్యూలా, వైస్ ప్రిన్సిపల్ జి.సత్య పాల్గొన్నారు.అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15, తమిళనాడులో రామేశ్వరంలో జన్మించారని, ఆయన విద్యార్థులకు గొప్ప ప్రేరణ అందించినందుకు ఐక్యరాజ్యసమితి కలాం జన్మదినాన్ని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా పేర్కొందని తెలియజేశారు. స్విట్జర్లాండ్ దేశం అయితే కలాం తమ దేశం సందర్శించిన రోజు మే 26న సైన్స్ డే గా ప్రకటించుకున్నారని చెప్పారు. గొప్ప విద్యార్థి ప్రేరణ నేతగా, శాస్త్రీయ సలహాదారునిగా, డి.ఆర్.డి.ఓ కార్యదర్శిగా, భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించారని మనస్ఫూర్తిగా పనిచేయని వారు జీవితంలో విజయం సాధించలేరని విద్యార్థులందరికీ కలాం గారు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డి. బ్యూలా మాట్లాడుతూ డాక్టర్ కలాం ప్రపంచ దేశాలలో 40 ప్రఖ్యాత వర్సిటీల నుంచి డాక్టరేట్ అందుకున్నారని పద్మభూషణ్ 1981, పద్మ విభూషణ్ 1990, భారతరత్న - ఇందిరాగాంధీ సమైక్యత అవార్డు 1997, వీర సావర్కర్ అవార్డు 1998, సంవత్సరాలలో అందుకున్న గొప్ప విద్యావేత్తని, శాస్త్ర పరిజ్ఞానానికి యువతలో ఉత్తేజాన్ని నింపే వింగ్స్ ఆఫ్ ఫైర్, ఇండియా 20 20, టార్గెట్ 3 బిలియన్స్, మై జర్నీ, ఇగ్నైటింగ్ థాట్స్, వంటి ఎన్నో రచనలు చేసినారని గొప్ప మేధాశక్తి కలిగిన కలాం గారు మన పిల్లల కోసం రేపటి కోసం మనం ఈరోజు త్యాగం చేద్దామని, శ్రమించి పనిచేసిన వారికే దేవుడు తన వంతు తోడ్పాటు అందిస్తాడని, ప్రపంచ స్థాయికి భారతదేశ ఎదగకపోతే మనల్ని ఎవరూ గౌరవించాలని, గౌరవం దక్కేది ఒక సామర్థ్యానికేనని, జీవితం క్లిష్టమైన ఆటయని, ఒక వ్యక్తిగా జీవించేందుకు నీకున్న జన్మ హక్కును నిలుపుకున్నప్పుడే ఆ ఆటలో నీవు గెలవగలవని తెలియజేశారు.ఈ జయంతి వేడుకలలో విద్యార్థిని విద్యార్థులకు అనేక పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాల్ డి.బ్యూలా చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ జయంతి వేడుకలలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. లైబ్రేరియన్ జి.నేరెళ్ళ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది.

# గూగుల్‌తో గేమ్ చేంజర్ కాబోతున్న విశాఖ

- విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు
- కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : గూగుల్ సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు ముందుకు పడిందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ల కృషి వల్లే ఇది సాధ్యమైందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ఈ కొత్త సాంకేతి కత ఉపయోగపడుతుందన్న ఆశాభావాన్ని సుభాష్ వ్యక్తం చేశారు. గూగుల్ సంస్థ విశాఖలో హైపర్ స్కిల్ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖ పట్నం గేమ్ చేంజర్‌గా మారబోతోందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఐటీ.. ఐటీ అనేలా విశాఖనగరం రూపుదిద్దుకోబోతోందని ఆయన తెలియజేశారు. ఏఐ టెక్నాలజీని సైతం విశాఖకు నిలయంగా మలిచే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బలమైన పునాదులు వేస్తున్నారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ఏకంగా దాదాపు 11లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, ఒక్కగూగుల్ సంస్థే లక్ష 33 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెడుతోందంటే అది బాబు గ్యారెంటీకి దిక్సూచిగా నిలుస్తుందని వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి పథంలో సాగుతున్న విశాఖ రూపురేఖలు ఈ డేటా సెంటర్ తో పూర్తిగా మారిపోతాయన్న ఆకాంక్షను సుభాష్ వ్యక్తం చేశారు. అటు ఉత్తరాంధ్ర వారికే కాకుండా కోస్తా జిల్లాలోని ఐటి నిపుణులకు ఈ సెంటర్ ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. భారత డిజిటల్ ఎకానమీని సమూలంగా మార్చేందుకు ఈ కేంద్రం ప్రేరకం అవుతుందని మంత్రి తెలియజేశారు. సీఎం చంద్రబాబు చొరవ, లోకేష్ శ్రద్ధాసక్తులకు మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేశారు.

# చాకిరేవుల గ్రామంలో జిల్లా కలెక్టర్ 'పల్లె నిద్ర'



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అడ్డతీగల మండలం మారుమూల గ్రామమైన చాకిరేవుల గిరిజన గ్రామంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మంగళవారం రాత్రి పల్లె నిద్ర చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజనులు వారి సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ముందుగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అడ్డతీగల మండలం చాకిరేవుల గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా చాకిరేవుల గ్రామ సమస్యలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గ్రామస్తులను కోరగా గ్రామంలో త్రాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. వీరవరం గ్రామం నుండి వెదురునగరం వరకు వెళ్లే రహదారి ఏర్పాటు చేయాలని, గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వీరవరం నుండి కొయ్యూరు మధ్యలో కాలువపై వంతెన ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో గిరిజన భూములకు సాగునీరు అందించే కన్నీరు వాగు అదేవిధంగా (ఏలేరు) కాలువపై రిజర్వాయర్ ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించారు. సంబంధిత అధికారులతో చర్చించి గ్రామ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం తనకు చాలా సంతృప్తి ఇచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గిరిజన ప్రాంత అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలు ప్రజలకు చేరే విధంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల తహసిల్దార్ దొరకయ్య, ఎంపీడీవో ఏ.వి.వి.కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డి.నాగరాజు, సర్పం చులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

- అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నేరములు అరికట్టుటలో భాగంగా ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఆకతాయిలు, ఈవ్ టీజింగ్‌కు పాల్పడే అసాంఘిక వ్యక్తులపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా ఎస్.పి బిందు మాధవ్ ఆదేశాల మేరకు, అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో గొల్లలగుంట జడ్పీ హైస్కూల్ జగ్గంపేట పిఎస్ లిమిట్స్, అన్నవరం పంపా రివర్ సరౌండింగ్ అన్నవరం పీఎస్ లిమిట్స్, తుని టౌన్ ఎగ్జిబిషన్ సరౌండింగ్ తుని, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ సాలిపేట కాకినాడ లిమిట్స్‌లలో నిఘా చేపట్టారు. మహిళలు, బాలికలకు భద్రత కల్పిస్తూ, వారికి సురక్షితంగా ఉన్నామనే నమ్మకాన్ని కలిగించేందుకు పోలీస్ విభాగం ఈ చర్యలు చేపట్టింది. డ్రోన్ కెమెరాల ద్వారా ఆకతాయిలను గుర్తించి, తగిన చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన పూర్వ విద్యార్థి తల్లిదండ్రులకు సన్మానం



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని చింతూరు గ్రామానికి చెందిన గుండిపోగు సంతోష్‌కి ఎంబీబీఎస్ సీట్ వచ్చిన సందర్భంగా సంతోష్‌ని, సంతోష్ తల్లిదండ్రులను బుధవారం భాస్కరా విద్యానికేతన్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు వారి యొక్క లక్ష్యాల కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపెట్టి వారి యొక్క కలలను సాకారం చేసుకుంటారని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన రాంబాబు మాట్లాడుతూ పిల్లలకు భవిష్యత్తులో ఏ విధంగా చదివితే వారి యొక్క లక్ష్యాలను చేరుకొనడానికి దిశా నిర్దేశం చేస్తూ విద్య యొక్క ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పిల్లలకు అమూల్యమైన సందేశం ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో "గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే" అవగాహన కార్యక్రమం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆదేశాల మేరకు, తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కనకరాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైటీసీ ప్రాంగణంలో "గ్లోబల్ హ్యాండ్ వాష్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బందికి చేతుల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. కనకరాజు మాట్లాడుతూ, వివిధ రకాల అంటువ్యాధుల నుండి మనం, మన కుటుంబ సభ్యులు రక్షించుకోవాలంటే రోజువారీ జీవితంలో చేతులు శుభ్రంగా కడుక్కోవడం అత్యంత అవసరమని తెలిపారు. కరోనా సమయంలో చేతుల పరిశుభ్రత పాటించడం వలన చాలా వరకు కరోనా వ్యాప్తిని నివారించగలిగినట్లు ఆయన పేర్కొన్నారు.ఈసందర్భంగా హ్యాండ్‌వాష్ యొక్క 8 విధానాలను ప్రదర్శిస్తూ, సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం పై సిబ్బందికి ప్రాక్టికల్ ప్రదర్శనలో మహిళా స్వయం సహాయక సంఘాల ఇవ్వబడింది.ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కనకరాజు మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం - మన చేతుల పరిశుభ్రత వలన కుటుంబ మంతా, మన సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా టెక్నికల్ ఎక్స్‌పర్ట్ ఫణికుమార్, శ్రీదేవి, రాజమహే ంద్రవరం సిటీ మిషన్ మేనేజర్ రామలక్ష్మి, సాయి కుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, పట్టణ సమాఖ్య పదాధికారులు మరియు రిసోర్స్ పర్సన్ల పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత

**– సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న, క్షిపణి పితామహుడు ఎపిజె అబ్దుల్ కలాం గొప్ప దార్శనికుడు, మార్గ దర్శిని అని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాలయంలో అబ్దుల్ కలాం 94వ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు, అసామాన్యుడు కాగలడని కలాం నిరూపించారన్నారు. అలాగే రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు పోగలడని, ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని భారత మాజీ రాష్ట్రపతి కలాం నిరూపించారన్నారు. కలలు కనండి..వాటిని సాకారం చేసుకోండి అని కలాం ఇచ్చిన సందేశం ప్రపంచ వ్యాప్తంగా యువతకు తారక మంత్రంలా పని చేసిందన్నారు. రక్షణ, అంతరిక్ష, వైద్య, మానవ రంగాల కోసం కృషి చేసిన శాస్త్రవేత్త అన్నారు. అగ్ని, పృధ్వీ క్షిపణుల రూప శిల్పి కలాం అన్నారు. కలాం సూక్తి వలన పర్యావరణం, చెట్ల పెంపకం పట్ల ఆయనకున్న అవగాహనను తెలియ జేస్తుందని చెప్పారు. ఆయన నిత్య విద్యార్థి అని అందుకే అబ్దుల్ కలాం జన్మదినమైన అక్టోబర్ 15ను అంతర్జాతీయ విద్యార్థి దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని చెప్పారు. ఆయన నిరాడంబరత, మానవీయత ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పి.పి. ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, కూటమి పార్టీ నాయకులు కడియాల రాఘవన్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, వీరబాబు, కోట తాతబ్బాయి, ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన గిరిజనుల చిరకాల వాంఛ



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Revenue(Lands.IV)Department– Alluri Sitarama Raju District (ASR) – Bifurcation of Y.Ramavaram Mandal, Rampachodavaram Division, ASR District into two Mandals i.e., Gurthedu Mandal with headquarters at Gurthedu comprising of 59 Villages and Y.Ramavaram Mandal with headquarters at Y.Ramavaram comprising of 78 Villages- Final Notification- Orders Issued.

REVENUE (LANDS – IV) DEPARTMENT

G.O.Ms.No.377 Dated:15-10-2025
Read the following:-

1. G.O.Rt.No.863, Revenue (LANDS- IV) Department,Dt:07.08.2025
2. From the District Collector, Alluri Sitharama Raju District, Computer No.1737/2025/Admin-A3,Dt:16.09.2025

&&&&

ORDER:-

The appended notification shall be published in Extra-Ordinary issue of Andhra Pradesh Gazette, Dated:15.10.2025. The Commissioner of printing, Stationery and Stores purchase, Andhra Pradesh State, Vijayawada is requested to furnish (100) copies of the Gazette notification for use of the Government.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G.JAYALAKSHMI
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT(FAC)




**– 'గుర్తేడు' మండల కేంద్రంగా జీవో 377 విడుదల**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో పెద్ద మండలంగా గిరిజన ప్రాంతంలో విస్తరించి ఉన్న వై.రామవరం మండలాన్ని రెండుగా విడదీస్తూ ప్రభుత్వం ఎట్టకేలకు జీవో 377 విడుదల చేసింది. వై.రామవరం మండలం సుమారు137 గిరిజన గ్రామాలతో ఎగువ భాగం, దిగువ భాగంగా అటవీ ప్రాంతంలో విస్తరించి, ప్రజలకు మండల కేంద్రం దూరంగా భారంగా ఉండేది. ఈ మండలాన్ని రెండుగా విడదీసి, 'గుర్తేడు' మండల కేంద్రంగా ప్రకటించాలని ఎంతోకాలంగా గిరిజనులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు గిరిజనులు టేకు ఆకులపై వినతిపత్రాన్ని పంపించారు. కాగా గుర్తేడు కాకుండా డొంకరాయి కేంద్రంగా మండల కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు ఆందోళన చేసినా ప్రభుత్వం గుర్తేడు కేంద్రంగానే మండలం ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేయడం విశేషం. ప్రభుత్వం తాజాగా బుధవారం జీవో నెంబర్ 377 ను విడుదల చేస్తూ 59 గ్రామాలతో గుర్తేడు కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేయడానికి రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జీవో విడుదల చేయడం జరిగింది. మిగతా 78 గ్రామాలను వై.రామవరం మండలంలోని ఉండేవిధంగా జీవోలో ఆదేశాలు జారీ చేశారు. వై రామవరం మండల కేంద్రం ఎగువ ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు దూరంగా ఉండటం వలన కొత్త మండలం ఏర్పాటు చేయాలని పలు గ్రామాలకు చెందిన గిరిజనులు ఎప్పటినుంచో కోరుతున్నారు. అయితే గుర్తేడు కొత్త గిరిజన మండలం ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇటీవల ప్రకటన చేయడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే కొత్త మండల కేంద్రం ఏర్పాటు విషయంలో వివాదం చెలరేగడంతో గిరిజనులు మరలా ఆందోళన బాట పట్టారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, బొడ్డగండి, కానివాడ, దారగడ్డ, పాతకోట పంచాయతీల పరిధిలోని 59 గిరిజన గ్రామాలతో కొత్త మండలం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా బొడ్డగండి పంచాయతీ పరిధిలో ఉన్న డొంకరాయి మేజర్ పంచాయితీ కేంద్రంను కొత్త మండలం చేయాలని ఆ ప్రాంత ప్రజలు ఎప్పటినుండో ఆందోళన చేస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాలకు మేలు చేసే విధంగా పరిపాలన సౌలభ్యం కోసం గుర్తేడు కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయంగా మండల కేంద్రాన్ని డొంకరాయికి మార్చాలని డిమాండ్ చేయడంపై గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు. గుర్తేడు మండల కేంద్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ గుర్తేడు, పాతకోట, దారగడ్డ, కానివాడ, బొడ్డగండి పంచాయతీల పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజలు వేలాదిమంది నిరసన ప్రదర్శన చేసారు. గుర్తేడు మండల కేంద్రం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంకు టేకు ఆకులపై వినతి పత్రాన్ని తయారుచేసి గిరిజనులు పంపించడం జరిగింది. వై.రామవరం మండల కేంద్రం తమ పంచాయతీలకు 150 కిలోమీటర్లు దూరంలో ఉండడం వల్ల ప్రజలు వారి పనులపై రాకపోకలు సాగించడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం, దీనిపై ఉన్నత అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగింది. అయితే భౌగోళికంగా గిరిజన గ్రామాలు, మండల కేంద్రం మధ్య దూరం ఎక్కువ కావడంతో గిరిజనులకు అధికారులను కలిసి వారి సమస్యలు చెప్పుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన మండలం ఆవశ్యకతను గుర్తించిన కూటమి ప్రభుత్వం కొత్త మండలం ఏర్పాటుపై ప్రకటన చేయడం జరిగింది. దీనిపై అభిప్రాయాలు సేకరించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులు చెబుతున్నారు. గుర్తేడు మండలం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు సత్వరమే తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

# ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

**– మడికి(చిలకలపాడు)లో దారుణం**



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకపాడులో చోటుచేసు కుంది.వివారాల్లోకి వెళ్తే సెలూన్ షాప్ నిర్వహించే పావులూరి కామరాజు (చంటి)(36) భార్య నాగదేవి సుమారు అయదేళ్లక్రితం ఆత్మహత్య చేసుకుంటుంది. అప్పుడు నుంచి కేసు కోర్టులో నడుస్తుంది.ఇటీవలనే రాజీ కూడా జరిగింది.ఈ నేపథ్యంలో ఏమైంది ఏమో తెలియదు కానీ బుధవారం రాత్రి అయిదవ తరగతి చదువుతూ అభిరామ్(11) ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్(8)లకు పురుగులు మందు పట్టించి అనంతరం ఫ్యాన్ ఉరివేసుకుని చంటి ఆత్మచేసుకున్నాడు. అయితే ఆత్మహత్య కారణాలు కూడా వీడియో చేసినట్లు తెలుస్తుంది. దీనిపై రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై జినరేష్‌లు విచారణ చేపెడుతున్నారు.

## యోగివేమన నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం,మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం మండ లానికి చెందిన గోపాల పురం గ్రామంలో నూత నంగా ఏర్పాటుచేసిన ప్రముఖ తత్త్వవేత్త, ప్రజా కవి యోగి వేమన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి యోగివేమన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయనతోపాటు యోగి వేమన విగ్రహ దాత, క్రియేటివ్ గ్రూప్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన సామాజిక సందేశాలు, ఆచరణలో విలువలు ఈనాటియువతకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. సమాజంలో సమానత్వం, నైతికత మరియు మానవతా విలువలను ప్రతిఒక్కరూ తన జీవితంలో అవలంబించాలి అని పేర్కొన్నారు. యోగి వేమన విగ్రహం గ్రామానికి స్ఫూర్తిదాయక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అనంతరం కమిటీ పెద్దలు యువత అందరూ కలిసి జగ్గిరెడ్డిని మరియు నరేష్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, యువత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం(అండాశయ వ్యాధులు మరియు క్యాన్సర్ వ్యాధి పై) నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా.ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రికి చెందిన హెలియోస్ హాస్పిటల్ డా.లలిత కంభంపాటి మరియు ముంబైకు చెందిన, ఎం.ఎస్.డి. ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, సీనియర్ థెరపీ మేనేజర్ అష్రఫ్ మహమ్మద్ చావడా ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. డా.లలిత కంభంపాటి మహిళల్లో అండాశయ వ్యాధి నియంత్రణ, హార్మోన్ల సమతుల్యత, మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత గురించి వివరించారు. అష్రఫ్ మహమ్మద్ చావడా గర్భాశయ క్యాన్సర్ టీకా యొక్క ప్రాముఖ్యత మరియు అది సర్వైకల్ మరియు ఇతర పెల్విక్ క్యాన్సర్లను నివారించడంలో చేసే పాత్ర గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 312 మంది విద్యార్థినులు మరియు మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఆదిత్య యూనివర్సిటీ తరపున ఫార్మసీ కళాశాల డీన్.డా.డి.సతీష్ కుమార్ దుశ్శాలువా జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఢిల్లీ పార్లమెంట్‌లోని ఏ బ్లాక్‌లో జరిగిన 2025-26 సంవత్సరానికి సంబంధించి కార్మిక, వస్త్రాలు మరియు నైపుణ్య అభివృద్ధిపై జరిగిన సమావేశంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై కమిటీ చర్చించడంతో పాటుగా పలు సూచనలు చేయడం జరిగిందని ఎంపీ హరీష్ తెలిపారు.